



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన

బిజెపిని బలపరిచే పార్టీలను ఓడించండి

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బిజెపిని బలపరిచే పార్టీలను అన్నింటిని ఓడించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ ఉమ్మడి కర్నూలు జిల్లా జనరల్ బాడీ సమావేశం నంద్యాల చెక్‌పోస్టు దేవి ఫంక్షన్ హాలులో కర్నూలు, నంద్యాల జిల్లాల కార్యదర్శులు బి.గిడ్డయ్య, ఎన్ రంగ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కె.నారాయణ మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతం కరువు కాటకాలతో అల్లాడుతుందని అన్నారు. పోతులపాడు నుండి సోమశిల వరకు సైకిల్ యాత్ర చేసామని, రాయలసీమ తలమానికం చేసే సైనికుల్లాపని చేశామన్నారు. బిజెపి ఒక కసాయి పార్టీ అని వంగి వంగి సలాం చేసే వారికి కాపాడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా చేసిన నల్ల చట్టాలను నిరసిస్తూ సంవత్సర కాలం పోరాటం చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసే విధంగా మెడలు వంచారని అన్నారు. హామీలను అమలు చేయకపోవడంతో ఢిల్లీలో మళ్ళీ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ గ్రాఫ్ పడిపోవడంతో రామాలయాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ 400 సీట్లు గ్యారెంటీ అని చెబుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి టిడిపి, వైసిపి, జనసేన పార్టీల నాయకులు సాష్టాంగ నమస్కారం చేస్తున్నారన్నారు. ప్రజల ఇబ్బందులు ప్రధానికి పట్టడం లేదని చెప్పారు. అయోధ్య రామన్న మందిరాన్ని నిర్మించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రాముని పేరు చెప్పుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. మోడీకి రైతుల, కార్మికుల ఆందోళనలు పట్టవన్నారు. మణిపూర్ లాంటి ప్రాంతాల్లో ఆదివాసీలను ఊచకోత కోసేలా చేసి అక్కడి సంపదను ప్రైవేటు వారికి అప్పజెప్పాలని చూస్తున్నారని చెప్పారు. ఆదివాసి మహిళ రాష్ట్రపతిని చేసి ఆమె చేత ఉరిశిక్ష వేయించారని, అటవీ చట్టం సవరణ చేశారని అన్నారు. అయోధ్య ప్రారంభానికి రాష్ట్రపతిని పిలవలేదని చెప్పారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, కె. రామాంజనేయులు, ఆవుల శేఖర్, రైతు సంఘం నాయకులు, జగన్నాథంలు ప్రభుత్వ విధానాలను గురించి తెలిపి సిపిఐ గాచేయాల్సిన పనులను వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, కె. రామాంజనేయులు, ఆవుల శేఖర్, రైతు సంఘం నాయకులు, జగన్నాథంలు ప్రభుత్వ విధానాలను గురించి తెలిపి సిపిఐ గాచేయాల్సిన పనిని గురించి వివరించారు. జిల్లా సహాయ కార్యదర్శిలు మునెప్ప, ఎస్ఎన్.రసూల్, నంద్యాల సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పూర్వపు నాయకులు భీమలింగప్ప, మహిళా సమాఖ్య నాయకులు గిడ్డమ్మ, లలితమ్మ నారాయణమ్మ, ఓర్వకల్ మండలం కార్యదర్శి పి.సుధాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పల్స్ పోలియో ర్యాలీకి హాజరైన విద్యార్థులకు ప్రజలకు సూచించారు. శనివారం పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరేట్ నుండి మెడికల్ కాలేజీ వరకు నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సజన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలై సాయంకాలం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య, డిఐఒ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిపిఎంఒ డాక్టర్ ఉమా, డిఇఎంఒ ప్రమీలా దేవి, డిప్యూటీ డిఇఎంఒ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో

- ఐదేళ్లలోపు చిన్నారుల అందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- డిఎంహెచ్ఒ డాక్టర్ బి.రామ గిడ్డయ్య

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్



మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య తెలిపారు. శనివారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి.రామగిడ్డయ్య మాట్లాడుతూ ఈనెల 3న ఆదివారం జిల్లా వ్యాప్తంగా అప్పుడే పుట్టిన బిడ్డల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు 'పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో జిల్లాలో 3,48,071 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలకు 1600 పల్స్ పోలియో కేంద్రాలలో ఆదివారం వేయుటకు అవసరమైన వాక్సిన్, ప్రచార నిర్వహణకు పోస్టర్లు, బ్యానర్లు పంపుట తదితర అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణం లో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 52 కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. భారతదేశంలో 2011 నుండి పోలియో కేసులు నమోదు కాలేదని, అయినప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో ఇంకా పోలియో కేసులు నమోదు అవుతున్నందున, ముందు జాగ్రత్త చర్యలుగా మన దేశంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతుల గుడారాలు వంటి హై రిస్క్ ప్రాంతాలలో ఉన్న 5 సం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు 63 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. ఏదేని కారణం చేత పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు ఈనెల 4, 5, 6న ఇంటింటికీ వైద్య బృందాలు తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. డెమో ప్రమీలా దేవి, ఎస్ఒ హేమసుందరం, డిపిహెచ్ఎన్ఒ ఇందిర, డిప్యూటి డెమో చంద్రశేకర్ రెడ్డి, హెచ్ఇ పద్మావతి, డెమో సెక్షన్, డిఐఒ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

4న విజయవాడ ధర్నాను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్ఆర్‌టిసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4న విజయవాడలో జరుగుధర్నా ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, వారాంతపు సెలవులు మంజూరు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌టిసిలో వేలాదిమంది హైర్ బస్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత లేదని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యతనిచ్చి ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. గ్రౌండ్ బుకింగ్ లో పనిచేస్తున్న వారికి కార్మిక చట్టాలు ఏవి అమలు కావడం లేదని అన్నారు. వారికి పిఎఫ్. ఇఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. గ్యారేజీలో పనిచేస్తున్న మెకానిక్కులకు స్లేల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగులో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల కోసం జరుగుతున్న ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు సంఘీభావం...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలో జరుగుతున్న రైతుల ఉద్యమానికి సంఘీభావంగా జిల్లావ్యాప్తంగా నిరసన ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కర్నూలు నగరంలో కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం హాజరయి మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేపట్టిందని విమర్శించారు. కేంద్ర బలగాలను ఉపయోగించి రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి కాల్పులు జరపడం ద్వారా ఐదుగురు రైతులు చనిపోయారన్నారు. అధికార బిజెపి ప్రభుత్వం భారతదేశంలో రైతులను రైతుల లాగా చూడకుండా ప్రత్యర్థులుగా భావించి యుద్ధ భయానకాన్ని సృష్టించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి రైతులే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇప్పటికైనా రైతులను, రైతు సంఘాల నాయకులను శాంతియుత వాతావరణంలో చర్చలకు ఆహ్వానించాలని తెలిపారు. రైతుల డిమాండ్లు నెరవేర్చాలని విన్నవించారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలన్నారు. 2022 విద్యుత్ రంగ ప్రయివేటీకరణ బిల్లును రద్దు చేయాలని, ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని, రైతుల విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడం మానుకోవాలన్నారు.

తొలి జాబితా విడుదల


టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ విడుదల చేశారు. ఆ తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఆళ్లగడ్డ టికెట్‌ను భూమా అఖిలప్రియకు, శ్రీశైలం టికెట్‌ను బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, కర్నూలు టికెట్‌ను టిజి.భరత్‌కు, పాణ్యం టికెట్‌ను గౌరు చరితారెడ్డికి, నంద్యాల టికెట్‌ను ఎన్ఎమ్‌డి.ఫరూక్‌కు కేటాయించారు. బనగానపల్లె టికెట్‌ను బీసీ.జనార్ధన్ రెడ్డికి, డోన్ టికెట్‌ను కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డికి, పత్తికొండ టికెట్‌ను కెఇ.శ్యాంబాబుకు, కోడుమూరు టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. ఆళ్లగడ్డ, శ్రీశైలం, కర్నూలు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, పత్తికొండ టికెట్లను ఆయా నియోజకవర్గాల టిడిపి సమన్వయకర్తలకే కేటాయించారు. డోన్‌లో గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్యాపిలి మండలం జలదుర్గం బాదుడే బాదుడు సభలో ధర్మవరం సుబ్బారెడ్డిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించారు. ఆయనను గెలిపించాలని కోరారు. ధర్మవరం సుబ్బారెడ్డి స్థానంలో కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డిని తొలి జాబితాలో అభ్యర్థిగా ప్రకటించారు. ధర్మవరం సుబ్బారెడ్డి అయోమయంలో పడ్డారు. కోడుమూరు టికెట్‌ను కొత్తగా బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. తొలి జాబితాలో ఉమ్మడి జిల్లాలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మిగిలిన స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లాలో ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందికొట్కూరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

ప్రశాంతంగా గ్రూపు-2 పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు-2 ఉద్యోగాలకు సంబంధించిన అర్హత పరీక్ష జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. జిల్లాలో 126 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం ఈ పరీక్షకు 36,816 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 30,163 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షకు 81.93 శాతం హాజరు నమోదయింది. గ్రూపు-2 అర్హత పరీక్షను జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారు.

అవీ..ఇవీ..అన్నీ..

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలల్లో, ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,96,739 మంది రైతులకు రూ.59.67 కోట్లు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలకు వడ్డీ రాయితీ ద్వారా 76,851 మంది రైతులకు రూ.18.21 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.



పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు ఎక్జిబిషన్ గ్రౌండ్స్‌లో శనివారం నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బి వై.రామయ్య, కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్ ఖాన్ , ఇటీవల పార్టీలో చేరిన ఎఎండి.ఇంతియాజ్ , మునిసిపల్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక , నగర కార్పొరేటర్లు లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణిలో చేశారు.



పత్రాలను పంపిణీ చేస్తున్న మేయర్ రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ తదితరులు



రవీంద్రలో తరంగ్ 2కె 24ను ప్రారంభిస్తున్న జి.పుల్లయ్య, అథితులు

రవీంధ్రలో తరంగ్ 2కె 24

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు అబ్బాస్ నగర్ లోని రవీంద్ర ప్రైమరీ విభాగం పాఠశాల వార్షికోత్సవానికి రవీంద్ర తరంగ్ 2కె 24 పేరుతో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ జి.వంశీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉప విద్యాధికారి హనుమంతరావు, కల్లూరు మండల విద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడారు. నేడు విద్యా విధానంలో చాలా పోటీ ఉందని, ఈ పోటీ ఆరోగ్యదాయకంగా ఉండాలని సూచించారు. విద్యావ్యవస్థలో అనేక మార్పులు వస్తూ ఉన్నాయన్నారు. ఆ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, చైర్మన్ జివిఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ రవీంద్ర పాఠశాల తన ప్రత్యేకతను నిలుపుకుంటూ విద్యా వ్యవస్థలో తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు దూసుకుపోతుందన్నారు.దీనికి ప్రధాన కారణం తల్లిదండ్రులు మాకు అందిస్తున్న సహకారమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శ్రీనివాసరావు, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, రిడ్జ్ పాఠశాల సిఇఒ జి. గోపీనాథ్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వైసిపి అరాచక పాలలకు చలమగీతం : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో వైసిపి అరాచకం పాలనకు చరమగీతం పాడుదామని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 32వ వార్డ్ ముజఫర్ నగర్, అభయ ఆంజనేయ స్వామిలో రెండవ రోజు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ 6 డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ తిరిగి పథకాల గురించి మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, పందిపాడు అయ్యప్ప రెడ్డి, శేఖర్ చౌదరి, అర్బన్ ఉపాధ్యక్షుడు పెద్ద బీచ్ పల్లి, వార్డ్ ఇంచార్జి టైలర్ నాగరాజు పాల్గొన్నారు.

కవులకు గురువులుండరు : నగ్నముని

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్



మాట్లాడుతున్న నగ్నముని

లలితకళల్లో ఉన్న కవిత్వాన్ని నేర్చుకోడానికి కవులకు గురువులుండరని కవిత్వం అనితరసాధ్యమైనదని ప్రముఖ దిగంబర కవి నగ్నముని అన్నారు. కర్నూలు లలిత కళాసమితిలో సాహితీ స్రవంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖకవి మువ్వా శ్రీనివాసరావు రచించిన 'అనితరుడు' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. సాహితీ స్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కవిత్వానికి సంబంధించి సాహిత్యంలో అనేక పరిశోధనలొస్తుంటాయని అవి కవినాడిని ప్రాణాన్ని పట్టుకుని చేస్తున్నారని అనుకోలేమన్నారు. కవికున్న దృక్పథం కవిశైలిలాంటివన్ని పరిశోధనలో సిద్ధాంకరీకరిస్తారని అనుకోలేమన్నారు. అనితరురు రాసిన రచన అనితర సాధ్యమైనదని కవి 'మువ్వా' అనితరసాధ్యమైన రచన చేస్తున్నారన్నారు. కవి గూర్చి అర్థమవ్వాలంటే సమూలంగా సమగ్రంగా కవిరచనల్నన్నింటిని చదవాలన్నారు. కవులందరిని కోరుకునేది నిరంతరం చదవాలని చదివినపుడే గొప్పకవిత్వం రాయగలరన్నారు. సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ వస్తుశిల్ప వైవిధ్యాలన్ని మువ్వా కవిత్వంలోనే చూస్తామని లోతైన కవిత్వం మువ్వాకే సాధ్యమన్నారు. ప్రముఖకవి జి.వెంకటకృష్ణ మాట్లాడుతూ కవి తన రచనలను సమాజానికి పరిచయం చేసినపుడే నిలబడతా డన్నారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ తెలుగు సాహిత్యచరిత్రలో నిలిచిపోయే రచన అనితరుడని అన్నారు. గొప్ప సైద్ధాంతిక భావజాలంతో కవిత్వం రాసిన మువ్వాను అభినందిస్తున్నానన్నారు. సభలో రచయిత మువ్వా శ్రీనివాసరావు, కథకులు ఇనాయతుల్లా, విరసం నాయకులు నాగేశ్వరాచారి సందేశం ఇచ్చారు. సభలో ప్రముఖకథారచయిత్రి పేరం ఇందిరాదేవి, కథారచయిత డాక్టర ఎం. హరికిషన్ ,అజీజ్ , ఆద్య మెడికల్స్ అధినేత ఎవిరెడ్డి, కవులు టి.వెంకటేష్ , ప్రమోద్ , సాహితీస్రవంతి జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపి బసవరాజు, ప్రధానకార్యదర్శి ఆవులచక్రపాణి యాదవ్ , నాగాంజనేయులు, తెలకపల్లి మధుసూధనశర్మ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

కర్నూలుకార్పొరేషన్ : మహాశివరాత్రినికి శ్రీశైలం వెంకటాపురంకు 71 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు కర్నూలు ప్రజా రవాణా అధికారి టి. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురానికి 43 బస్సులు, శ్రీశైలానికి 28 బస్సులను నడుపుతున్నామని తెలిపారు. శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ భార్గవ్‌తేజ

ఎన్నికల సెక్టోరల్ అధికారులతో సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ ఓల్డ్ కౌన్సిల్ హాల్ నందు శనివారం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ ఎన్నికల సెక్టోరల్ ఆఫీసర్లు , సెక్టోరల్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్టోరల్ అధికారుల ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా మ్యాపింగ్ చేసిన దుర్బలత్వాన్ని గూర్చి, గుర్తించబడిన క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, వల్నరెబుల్ పోలింగ్ స్టేషన్స్ పై చర్చించారు. కార్పొరేషన్ అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్ , కర్నూల్ అర్బన్ తహసిల్దార్ మోహన్ , సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సెక్టోరల్ ఆఫీసర్లు, సెక్టోరల్ పోలీస్ ఆఫీసర్లు, కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అబ్దుల్లా,

పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని కొన్ని కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు, బ్యానర్లు, వాట్సప్ గ్రూపుల్లో పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నాయని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఒ శామ్యూల్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే కర్నూలు జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలైన నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, డిల్లీపబ్లిక్, ఎడిపై పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి జిల్లా వ్యాప్తంగా పోస్టర్లు, బ్యానర్లు, ద్వారా మా పాఠశాలలో అడ్మిషన్లు మొదలయ్యాయనే ప్రచారం చేస్తున్నారన్నారు. పాఠశాలలో ఇప్పుడు అడ్మిషన్లు చేసుకుంటే ఫీజులలో మినహాయంపు ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ అడ్మిషన్లు చేస్తున్న అలాంటి కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలల పైన అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు అమర్ తదితరులు పాల్గొన్నారు.



గుడ్ షెఫర్డ్ హై స్కూలులో సైన్స్‌ఎక్స్‌ఫోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని


గుడ్‌షెఫర్డ్ స్కూలులో ఘనంగా సైన్స్‌ఎక్స్‌ఫో

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరం విఠల్ నగర్ లో గల గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలులో శనివారం సైన్స్ ఎక్స్‌ఫో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు అత్యంత ఆసక్తికరంగా తమ తమ నమూనాలను ప్రదర్శించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని నమూనాల నుండి ఉత్తమ నమూనాలను ఎన్నుకొని సదరు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి , 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి , ఉప విద్యాశాఖ అధికారి , కరస్పాండెంట్ మిన్నల్ల, ప్రిన్సిపల్ మెహరున్నీస , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంపశయనం, బేటి బచావో - బేటి పడావో, చంద్రయాన్ - 3, సేవ్ఎర్త్, సేవ్‌వాటర్ , సేవ్ఎనర్జి, అనంత బావి. రకరకాల అంశాలను విద్యార్థులు చక్కగా ఆంగ్ల భాషలో చెప్పిన విధానాన్ని పలువురిని ఆకర్షించాయి.

ఎడిపైలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ఎడిపై స్కూలులో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న అతిథులు

కర్నూలు నగర శివారులలోని ఎడిపై వరల్డ్ స్కూల్లో శనివారం ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒమేగా హాస్పిటల్ సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రవీంద్రబాబు, శాంతిరాం మెడికల్ కళాశాల సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సాయి వాణి పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఇలాంటి వాటిలో చురుకైన ప్రదర్శన చూపాలన్నారు. సైన్సు నేటి మానవాళికి ఎంతో దోహద పడుతుందన్నారు. సైన్స్‌లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు అధ్యయనం చేసి విద్యార్థులకు కూలంకషంగా వివరించాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించి అభినందించారు. స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జోసఫ్, కోఆర్డినేటర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కిట్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తన స్వగృహంలో సమావేశం నిర్వహించారు. లోకేష్ పర్యటనకు సంబంధించిన శంఖారావం కార్యక్రమ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికార వైసిపి పద్మవ్యూహాలను తలదన్నే విధంగా టిడిపి, జనసేన ఉమ్మడి పార్టీలు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని తెలిపారు. నియోజకవర్గంలోని పట్టణం, మండలంలోని క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, బూత్ కన్వీనర్లు, ఆయా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పత్రాలతో పూర్తి హక్కులు

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

జగనన్న ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీతో లబ్ధిదారులకు ఇంటి స్థలాలపై పూర్తి హక్కులు వస్తాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని రాంపురంలోని ఎమ్మెల్యే స్వగృహంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో నవరత్నాల్లో భాగంగా ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని తెలిపారు. ప్రతి లబ్ధిదారునీ నుంచి తంబ్ వేయించి ధ్రువీకరణతో ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా బ్యాంకు రుణాలు పొంది చిరు వ్యాపారాలు చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైతే అమ్ముకునే అధికారం కూడా లబ్ధిదారులకు జగనన్న ఇచ్చారని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యేగా నాలుగోసారి గెలిపించి తనను ఆశీర్వదించాలని తెలిపారు.

కౌతాళంలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కౌతాళం


పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కౌతాళంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, సర్పంచి పాల్ దినకరన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉప్పరగేరిలో, పల్లెటగేరిలో సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి సహకారంతో సచివాలయాలకు 'గడపగడపకు' నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సచివాలయానికి రూ.40 లక్షల చొప్పున మూడు సచివాలయాలకు రూ.1.20 కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరయ్యాయని చెప్పారు. ఈ నిధులతో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఉప సర్పంచి చక్ర తిక్కయ్య, పూజారి లింగన్న, వీరేష్, అబ్దుల్ సమద్, ఖాసీం పాల్గొన్నారు.

9న వికలాంగుల మహాగర్జన : విహెచ్‌పిఎస్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఈనెల 9న నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో వికలాంగుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు విహెచ్‌పిఎస్ నాయకులు తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే వికలాంగుల మహా గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. శనివారం విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బీసీ.సోమన్న అధ్యక్షతన కరపత్రాలు పంపిణీ చేశారు. కె.రామాంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షులు నాగ శేషమ్మ, కె.విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బి.రఘువీరా, నందవరం మండల అధ్యక్షులు కె.గుంటెప్ప, గోనెగండ్ల మండల ప్రధాన కార్యదర్శి ఎస్.మాబాష, కోశాధికారి రామాంజనేయులు, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బి.రంగన్న మాట్లాడారు. మహాసభకు వికలాంగులు భారీగా తరలిరావాలని కోరారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

- మున్సిపల్ చైర్మన్ శాంత - పోలియో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని

నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ శాంత తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కల్పించేందుకు కమిషనర్ రామచంద్రా రెడ్డి మెడికల్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. శనివారం మున్సిపల్ చైర్మన్ శాంత, కమిషనర్ రామచంద్రా రెడ్డి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని శ్రీనివాస్ భవన్, భీమా సర్కిల్ మీదుగా మున్సిపల్ మైదానం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్నారుల నిండు జీవితం కోసం రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను ఈనెల 3 నుంచి ప్రభుత్వం పోలియో చుక్కల వేస్తోందని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరనాథ్, హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు, మల్లికార్జున పాల్గొన్నారు. **గోనెగండ్ల** వైద్యశాల నుంచి సంత బజార్ కూడలి వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని డాక్టర్ రవళి మాట్లాడారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పిల్లల తల్లిదండ్రులు వారికి సమీపంలో ఏర్పాటు చేసిన పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాల్లో తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు. సిబ్బంది హనుమంతు, పరమేష్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **చిప్పగిరి**లో ఆయా పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పద్మజ, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. **కౌతాళం** మండలం నదిచాగి సచివాలయం పరిధిలో పజలకు అవగాహన కల్పిస్తూ మేళిగనూరు గ్రామ ప్రధాన వీధుల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త కామాక్షి, పాఠశాల ఉపాధ్యాయులు అంబమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆస్పరి**లోని ప్రభుత్వాస్పత్రి నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బాలకృష్ణ, ఎఎన్ఎం పద్మ పాల్గొన్నారు.


ఆదోని ర్యాలీ నిర్వహిస్తున్న చైర్మన్, అధికారులు


గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


చిప్పగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


కౌతాళంలో...


ఆస్పరిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రతి హామీనీ నెరవేర్చిన జగన్

- వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జి విరుపాక్షి

ప్రజాశక్తి - హాలహర్వి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులు కూడా చేశారని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి తెలిపారు. 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా విరుపాక్షి మండలంలోని కొక్కరచేడు, బెవినహాల్, శ్రీధర్ హాల్, మల్లికార్జున పల్లి గ్రామాల్లో విరుపాక్షి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమం నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపిపి నాగేష్, వైసిపి మండల కన్వీనర్ రామిరెడ్డి, నాయకులు మల్లికార్జున, జెసిఎస్ కన్వీనర్ రంజిత్ పాల్గొన్నారు.


విరుపాక్షిని సన్మానిస్తున్న నాయకులు

ఒపిఎస్‌ను అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వై.రామాంజనేయులు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ముద్రించిన 'ఓట్ ఫర్ ఒపిఎస్' పుస్తకాన్ని శనివారం మదిరే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఓట్ ఫర్ ఒపిఎస్' నినాదంతో దశలవారీ పోరాటంలో భాగంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలూ మేనిఫెస్టోలో చేర్చాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తూ మొదటి సంతకం చేసే వారికి తమ ఓటు ఉంటుందని చెప్పారు. యుటిఎఫ్ ముద్రించిన పుస్తకంలో సిపిఎస్ విధానం నేపథ్యం, సిపిఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిగే నష్టం, సిపిఎస్‌పై ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితి, కేంద్ర వైఖరిపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించే విధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎవరికి ఓటు వేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రత్నం, యుటిఎఫ్ నాయకులు పి.రంగనాయకులు, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు అరుణ జ్యోతి, ఈరన్నగౌడ్, జక్రియ, పర్వీన్ భాను, బి.సుధాకర్ బాబు, కె.రాము, శంకర్ నాయక్, ఈరన్న, యువరాజు పాల్గొన్నారు.


'ఓట్ ఫర్ ఒపిఎస్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దబావి చుట్టూ ప్రహరీ ఏర్పాటు


మాట్లాడుతున్న సర్పంచి దంపతులు హైమావతి, చంద్రశేఖర్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని పెద్దకట్ట వీధిలో ఉన్న పెద్దబావి చుట్టూ రక్షణగా ప్రహరీని ఏర్పాటు చేసినట్లు గోనెగండ్ల మేజర్ పంచాయతీ సర్పంచి హైమావతి, ఆమె భర్త అడ్వకేట్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎప్పుడూ నీటితో నిండి ఉండే పెద్ద బావి చుట్టూ ప్రహరీ లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులకు ఇబ్బందిగా ఉండేదని తెలిపారు. కొద్దినెలల క్రితం ఈ బావిలో ఆరేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యగా గ్రామస్తుల కోరిక మేరకు శనివారం ఈ గోడ చుట్టూ నాపరాతి బండలతో ప్రహరీని ఏర్పాటు చేయించామని వివరించారు.

తక్కువ చార్జీలతో ధాన్యం నిల్వలు

- సెంట్రల్ వేర్ హౌస్ మేనేజర్ త్యాగరాజ్

ప్రజాశక్తి - ఆదోని

ప్రయివేట్ గోడౌన్లు వసూలు చేసే చార్జీలతో పోల్చుకుంటే ప్రభుత్వ గోడౌన్లలో తక్కువ ధరకే ధాన్యం నిల్వ చేసుకుంటున్నామని, ఈ అవకాశాన్ని రైతులు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ వేర్‌హౌస్ ఆదోని శాఖ మేనేజర్ త్యాగరాజు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డు రోడ్డులోని కార్యాలయ ఆవరణలో శనివారం గిడ్డంగుల శాఖ 68వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి రిటైర్డ్ ఉద్యోగులు తిప్పన్న, జాన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోని కేంద్ర గిడ్డంగులన్నింటినీ ప్రభుత్వం డిజిటలైజేషన్‌లోకి మార్చు చేస్తోందని తెలిపారు. ప్రయివేట్ గిడ్డంగుల కంటే ప్రభుత్వ రంగ సంస్థ గిడ్డంగులతో రైతుల సరుకు భద్రతతో పాటు తక్కువ ధరకే నిల్వ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. నిల్వ ఉంచిన ధాన్యంపై బ్యాంకు రుణాలు కూడా పొందవచ్చని తెలిపారు. త్వరలోనే ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్ సిస్టం అమలు చేసేందుకు రూపకల్పన చేస్తున్నారన్నారు. దీని ద్వారా రైతులకు సమయం వృథా కాకుండా డిజిటల్ సైన్ పొందిన వెంటనే బ్యాంకు రుణాలు పొందవచ్చని చెప్పారు. 22.520 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల 9 గోడౌన్లు ఉన్నాయని తెలిపారు. రైతులకు 30 శాతం రాయితీ, లైసెన్స్ కలిగిన వ్యాపారులకు 10 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. ప్రయివేట్ గోడౌన్లలో నిల్వ చేసుకుని నష్టపోవద్దని సూచించారు. ఎఒ అశోక్ కుమార్ రెడ్డి, కెడిసిఎంఎస్ సిబ్బంది శిరీష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెంట్రల్ వేర్ హౌస్ మేనేజర్ త్యాగరాజ్

కోటకొండలో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - దేవనకొండ


పవన్ కుమార్ (ఫైల్)

మండలంలోని కోటకొండ గ్రామంలో శనివారం ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి కమ్మరి వెంకటేష్ కుమారుడు కమ్మరి పవన్ కుమార్ (21) అగ్రికల్చర్ డిప్లొమా పూర్తి చేశారు. ఉద్యోగ ప్రయత్నంలో ఉంటూ కొంత అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- ఆదోని జిల్లా సాధన సమితి అధ్యక్షులు నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని



ఆదోనిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడారు. ఆదోని పట్టణ ట్రాఫిక్‌లో బైక్ నడపాలంటే రెండు గుండెలు, నాలుగు కళ్లు ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు ఆరోగ్య, మానసిక సమస్యలకు గురవుతున్నారని చెప్పారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పట్టణంలో 60 అడుగుల వెడల్పు గల రోడ్లు వేయాలని, వాహనాలకు, ఆటోలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. ఫుట్ పాత్ నిర్మించి పాదచారుల ఇబ్బందులను తొలగించాలని, చివరగా వివాదాలు లేని బైపాస్ నిర్మించి పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా మళ్లించాలని తెలిపారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, మండల కార్యదర్శి డి.రామాంజనేయులు కోరారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. వలసలను నివారించి, ఉపాధి పనులను 200 రోజులకు పెంచాలని ఈనెల 5న ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ వలసలకు పెట్టింది పేరని, డివిజన్ పరిధిలో లక్ష మందికిపైగా కూలీలు తెలంగాణ, గుంటూరు, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు పని కోసం వలస బాట పట్టారని తెలిపారు. అధికారులు గ్రామాలకు వచ్చి వారికి ఉపాధి చూపిస్తామని మాటలు చెబుతున్నారని, పనులు చేసి మూడు నెలలు దాటుతున్నా వేతనాలు చెల్లించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో అదనంగా రావాల్సిన 50 రోజుల పని దినాలు నేటికీ రాలేదని తెలిపారు. వేతనం కూడా చాలా అన్యాయంగా ఉందని, కనీస వేతనం రూ.400 నుంచి రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు ఏ పనీ లేక ఇంటి దగ్గర ఉండాల్సిన పరిస్థితి ఉందని, అదనంగా వంద రోజులు పెంచాలని కోరారు. ఈనెల 5న ఉదయం 10 గంటలకు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాకు వ్యకాస అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హాజరవుతారని తెలిపారు. కూలీలందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

శ్రీశైలం పాదయాత్రికులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - గోనెగండ్ల


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సిఐ రామకృష్ణయ్య

శ్రీశైలం పాదయాత్రకు వెళ్లే కర్ణాటక, ఆంధ్ర భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని గోనెగండ్లలో ఆర్ఎంపిలు ఉస్మాన్ మియా, నాగేశ్వరరెడ్డి, ఫార్మాసిస్ట్ కష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వాహకులు సురేష్ బాబు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గోనెగండ్ల సిఐ ఎ.రామకృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య శిబిరాన్ని పాదయాత్ర భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీశైలానికి వెళ్లే పాదయాత్రికులకు ఎండ వేడికి కాళ్లు మొబ్బలెక్కడం, వడదెబ్బ, జ్వరం, ఒళ్లు నొప్పులతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఈ శిబిరం ద్వారా ఉచిత వైద్య సేవలు, మందులు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. గత ఐదేళ్లుగా సేవా దృక్పథంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవలు అందించడం పట్ల నిర్వాహకులను సిఐ అభినందించారు.

'రెయిన్‌బో'లో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరులోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తయారు చేయించిన వివిధ రకాల ప్రదర్శన బోర్డు, నమూనాలను ప్రదర్శించి వాటి గురించి సందర్శకులకు వివరించారు. అనంతరం కరస్పాండెంట్ గోవిందరెడ్డి మాట్లాడారు. వీటిని విద్యార్థులతో తయారు చేయించి ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో ప్రేరణ కలుగుతోందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల ప్రగతిని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల అవగాహన పెరుగుతుందన్నారు. అలాగే దీనిని సందర్శించిన వారికి కూడా విజ్ఞానశాస్త్రం ఏమి చేయగలదో అర్థమవుందని తెలిపారు. విద్యార్థుల విజ్ఞానశాస్త్ర ప్రదర్శన సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రెయిన్‌బో పాఠశాలలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

గ్రామంలో అభివృద్ధి పనులు

- సర్పంచి సరళమ్మ, వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని సర్పంచి అల్లమ్మ గారి సరళమ్మ, వైసిపి గ్రామ సీనియర్ నాయకులు అల్లమ్మ గారి పురుషోత్తం రెడ్డి తెలిపారు. శనివారం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్మశాన వాటికకు వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కల్పించాలని 'గడపగడప మన ప్రభుత్వం'లో భాగంగా గ్రామస్తులు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని కోరారని తెలిపారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' అయిపోయిన వెంటనే శ్మశాన వాటికకు వెళ్లే దారిని శుభ్రం చేయించి, గరుసు రోడ్డు వేస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపురం గ్రామంలో దగ్గరుండి శ్మశాన వాటికకు వెళ్లేందుకు గరుసుతో రోడ్డు వేయించినట్లు తెలిపారు. అలాగే డ్రెయినేజీ కాలువలో అడ్డంగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసినట్లు చెప్పారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.


పనులను పర్యవేక్షిస్తున్న వైసిపి సీనియర్ నాయకులు

నూతన శివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


శివాలయాన్ని ప్రారంభిస్తున్న మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు

మండలంలోని కలుగొట్ల గ్రామంలో నూతన శివాలయాన్ని శనివారం ఎంతో పవిత్రంగా, వేదమంత్రాల మధ్య, ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఆలయ నిర్మాణ కమిటీ పిలుపు మేరకు సర్వమతాల సంస్కృతిని గౌరవించే వ్యక్తి, మానవతావాది, మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు నూతన శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడారు. సర్వమత సమ్మేళనం కోసం పాటు పడే వ్యక్తి, మానవ సేవే మాధవ సేవగా ముందుకు వెళ్లే వ్యక్తి డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు నూతన శివాలయం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆయనను శాలువా వేసి సన్మానించారు. అనంతరం డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు మాట్లాడారు. కులమతాలకు అతీతంగా అందరి సహాయ, సహకారాలతో ఎంతో ఖర్చు పెట్టి, ఎంతో ఆధ్యాత్మికంగా, ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే విధంగా ఇంత గొప్ప శివాలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ పెద్దలు కొండన్న గౌడ్, లంక హనుమంతు, నీలకంఠ, మల్లెల గ్రూప్ సభ్యులు పెద్దయ్య, సామ్యేలు, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా మహా శివపూజ

ప్రజాశక్తి - హోళగుంద

మహా శివరాత్రి సందర్భంగా శనివారం శ్రీపోతులింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో శివపార్వతుల మహా శివపూజ నిర్వహించారు. మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో ఉన్న భక్తులకు, శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తులకు శివ స్వాములు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం లింగ స్వరూపుడైన శివుని ఊరేగించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో ఊరేగింపులో భస్మం చల్లుకుంటూ నృత్యం చేస్తూ శివమాలధారులు ఊరేగించారు. ఈ సందర్భంగా శివదీక్షస్వాముల ఆధ్వర్యంలో శివలింగ స్వరూపాన్ని వాహనంలో ఒకరిపై ఒకరు భస్మం చల్లుచుకుంటూ అఘోర వేషధారణలో శివనామస్మరణ చేశారు.

యువకవికి రాయల సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - ఆదోని


పురస్కారం అందుకుంటున్న యువ కవి

ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామానికి చెందిన యువకవి రాజశేఖర్‌ను సాహితీ పురస్కారం వరించింది. శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం వారు ఫిబ్రవరి 25న శ్రీకృష్ణ దేవరాయల రెండో రాజధాని పెనుకొండలో చేపట్టిన కవిత యాత్రలో ఈ పురస్కారం అందజేశారు. అభ్యుదయ భావాజాలంతో మతసామరస్యంపై పెనుగొండలో సందల్ మహల్‌లో ప్రముఖుల సమక్షంలో కవితను పఠించినందుకు పుట్టపర్తి నారాయణాచార్యులు సభా వేదిక అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ కవి, రచయిత కల్లూరి రాఘవేంద్ర రావు చేతుల మీదుగా రాయల సాహితీ పురస్కారం అందుకున్నామని పురస్కార గ్రహీత రాజశేఖర్ శనివారం తెలిపారు. అవకాశం కల్పించిన శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాహితీ మిత్రులు, గ్రామ సన్నిహితులు రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు.





పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

నిండు జీవితానికి రెండు చుక్కలు

- పల్స్ పోలియో విజయవంతం చేద్దాం
- అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియోను తరిమెయ్యాలని డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశాలు పెద్దఎత్తున్న అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈనెల 3వ తేదీ జరిగే జరిగే పల్స్ పోలియో కార్యక్రమములో పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు సూచించారు. శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి టెక్కే వరకు నిర్వహించే పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి సారి రెండు పోలియో చుక్కలు వేయించడం వల్ల పోలియో వ్యాధిపై నిరంతరము విజయము సాధిస్తుందన్నారు. పోలియో చుక్కలు వేయించండి పోలియో వ్యాధిని తరిమి కొట్టండి అనే నినాదాల ద్వారా ప్రజలకు పోలియో వ్యాధిపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమములో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, మునిసిపల్ హెల్త్ అధికారి, డా. అంకిరెడ్డి ఇంచార్జ్ డెమో రవీంద్ర నాయక్, ఎంపీహెచ్ఈ ఓ జగదీశ్వరప్ప, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** 5 సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోని వ్యాధిని తరిమికొట్టాలని పట్టణ ప్రాథమిక కేంద్రం వైద్యధికారిని పీర్దాస్, మునిసిపల్ కమిషనర్ హరి ప్రసాద్ అన్నారు. శనివారం నాడు పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పట్టణ ప్రాథమిక కేంద్రం నుండి అంబేద్కర్ సర్కిల్, గౌడ్ సెంటర్ మీదుగుగా ర్యాలీ నిర్వహిం చారు. గౌడ్ సెంటర్ నందు మానవ హారం నిర్వహించి ప్రజలకు అవగా హనా కల్పించారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు షేక్ షావలి, టిబి సూపర్వైజర్ రవికుమార్,ఫార్మసిస్ట్ పటేల్,ఆరోగ్యకార్యకర్త సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అవసరమని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.శివ శంకరుడు పేర్కొన్నారు. పట్టణంలోని కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి వీధుల్లో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఇ.ఓ. వెంకటేశ్వర్లు ,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు నాగరాజు,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సాలమ్మ, చిట్టెమ్మ, సి.హెచ్.ఓలు,ఏ.ఎన్.ఎమ్ లు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండల కేంద్రంలో డాక్టర్ భావన డాక్టర్ సవిత ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో చుక్కలతో పోలియోని దూరం చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ శివన్న, సిహెచ్ఓ మాధవి, తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పోలియో చుక్కల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పిహెచ్ సెంటర్ ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు నరసింహ, ఎంపీహెచ్వో దస్తగిరి రెడ్డి, సూపర్వైజర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు:** వేల్పనూరు పీఎస్ సి పరిధిలోని వేల్పనూరు రేగడగూడూరు అబ్దుల్లాపురం గుంతకందాల గ్రామాలలో పల్స్ పోలియో ర్యాలీ డాక్టర్ జహీర్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్కూల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశ వర్కర్లు, ఏఎన్ ఎంలు పట్టణంలోని పటేల్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ షైనీ ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని నినాదాలు చేశారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, నజురున్నిసా, నాగస్వాములమ్మ, భాగ్యమ్మ, మహేశ్వరి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మిగతా 6వ పేజీలో...



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ తదితరులు

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శనివారం జరిగిన పరీక్షకు జనరల్ 10,178 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 9,607 మంది పరీక్ష రాశారు. 571మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. అలాగే ఒకేషనల్ 960 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 898 మంది విద్యార్థులు పరీక్షకు హాజర య్యారు. మిగిలిన 62 మంది విద్యార్థులు గైర్హాజ రయ్యారు. జనరల్, ఒకేషనల్ మొత్తం కలిపి 11,138 మంది హాజరు కావలసి ఉండగా 10,505 మంది విద్యార్థులు హాజరయ్యారు.

633 మంది విద్యార్థులు గైర్హా జరైనట్లు డివిఈఓ సునీత తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షా ప్రారంభం రోజు, ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగాను జరిగినట్లు డివిఈఓ తెలిపారు. నంద్యాల పట్టణం లోని ఎస్ వై వి జూనియర్ బాలికల కాలేజి, నలంద జూనియర్ కాలేజిలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను శనివారం జిల్లా కలెక్టర్ డా. కే. శ్రీనివా సులు, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తనిఖీ చేశారు. ఇన్విజిలెటర్లకు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు జిల్లా కలెక్టర్ తగు సూచనలు ఇచ్చారు.

బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల పర్యవేక్షణ అధికారి రామ సుబ్బారెడ్డి తెలిపారు. మొత్తం విద్యార్థులు 118 మంది పరీక్షలకు రావాల్సి ఉండగా 115 మంది పరీక్షలు రాయడం జరిగిందని ముగ్గురు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

20 వరకు ఎంఎస్ఎంఇల సర్వే

- జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రపంచ బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోనూ ఎంఎస్ఎంఈ ఏకీకృత పోర్టల్ ప్రారంభించడం జరిగిందని,ఈ నెల 20వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ర్యాంప్లోని ఒక అంశమైన ఎంఎస్ఎంఈ ఫార్మలైజేషన్లో భాగంగా ప్రభుత్వం పరిశ్రమల శాఖకు సర్వే నిర్వహిస్తోందని, ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఏపీ ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్‌ను జిల్లాలోని పరిశ్రమలకు అనుసంధానం చేయడం కోసం ఎంఎస్ఎంఈ సర్వేను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా తయారీ, సేవ, వాణిజ్యరంగంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ఫ్లాట్ ఫామ్‌లోకి తీసుకువచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ.వన్ పోర్టల్‌కు అనుసంధించడం ద్వారా ఎంఎస్ఎంఈల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంద న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు పట్టణ ప్రాంతాలలో వార్డు ఆమెనిటీస్ సెక్రెటరీస్ చేపట్టే ఎంఎస్ఎంఈల సర్వేకు సహకరించాలన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని డేటా బేస్‌లను అభివృద్ధి చేయడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సులువుగా ఉంటుందన్నారు. రానున్న నాలుగేళ్లలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఖ్యను రెట్టింపు చేయడంతో పాటు వ్యాపారాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ అండ్ యాక్సలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) పథకాన్ని అమలు చేస్తోం దన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఎంఎస్ఎంఈల వివరా లను సేకరించడానికి ప్రత్యేక సర్వేను నిర్వహిస్తోం దన్నారు. పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవలప్మెం ట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సర్వే ద్వారా డేటాను సేకరించి ఏపీఎంఎస్ఎం ఈ వన్ పోర్టల్ ను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ఉద్యమ్ పోర్టల్లో నమెదుకాని ఎంఎస్ఎంఈలను గుర్తించి వారికి అవగాహన కల్పించే విధంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. దీనిద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈలకు అందించే పథకాలు, బ్యాంకు రుణాలు సులభంగా పొందడం, ఆలస్యమైన చెల్లింపులను డిలేయ్డ్ పేమెంట్ సమాధాన పోర్టల్ అనుసంధానం చేయడం వంటి ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ర్యాంప్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, పరిశ్రమల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఏపీ ఎం ఎస్ ఎం ఈ వన్ పోస్టర్ ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పరిశ్రమల జిల్లా మేనేజర్

రైతులకు సంఘీభావం...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డబ్ల్యూటీవో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు సంఘీభావంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాల పట్టణంలోని నూనెపల్లె-కోవెలకుంట్ల జంక్షన్‌లో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఢిల్లీలో మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శాంతియుతంగా ఎక్కడికక్కడ రైతులు నిరసన తెలియజేస్తుంటే వారిపై లబ్బర్ బుల్లెట్లు, బాష్ప వాయువులు, నీటి ఫిరంగులను ఉపయోగించి ప్రాణాలను బలి తీసుకుంటుందని విమర్శించారు. డబ్ల్యూటీవోలో రైతులకు ఎలాంటి సంక్షేమం చేపట్టకూడదని ప్రపంచ బ్యాంకు షరతులను అమలు చేయడం కోసం ఒప్పందాలను చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. రైతులను వారి పొలాల్లోనే బానిసలుగా చేయాలని చూస్తే సహించేది లేదని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందుల గురి చేస్తే బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. కార్మికుల 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి నయా బానిసలుగా చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలని కోరారు. రైతులు చేసే పోరాటానికి కార్మికులు అండగా నిలబడుతున్నారని, రాబోయే కాలంలో ప్రజలు కూడా గమనించి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

తొలి జాబితా విడుదల : టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ విడుదల చేశారు. ఆ తొలి జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఆళ్లగడ్డ టికెట్‌ను భూమా అఖిలప్రియకు, శ్రీశైలం టికెట్‌ను బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, కర్నూలు టికెట్‌ను టిజి.భరత్‌కు, పాణ్యం టికెట్‌ను గౌరు చరితారెడ్డికి, నంద్యాల టికెట్‌ను ఎన్ఎమ్‌డి.ఫరూక్‌కు కేటాయించారు. బనగానపల్లె టికెట్‌ను బీసీ.జనార్ధన్ రెడ్డికి, డోన్ టికెట్‌ను కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డికి, పత్తికొండ టికెట్‌ను కెఇ.శ్యాంబాబుకు, కోడుమూరు టికెట్‌ను బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. ఆళ్లగడ్డ, శ్రీశైలం, కర్నూలు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, పత్తికొండ టికెట్లను ఆయా నియోజకవర్గాల టిడిపి సమన్వయకర్తలకే కేటాయించారు. డోన్‌లో గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్యాపిలి మండలం జలదుర్గం బాదుడే బాదుడు సభలో ధర్మవరం సుబ్బారెడ్డిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించారు. ఆయనను గెలిపించాలని కోరారు. ధర్మవరం సుబ్బారెడ్డి స్థానంలో కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డిని తొలి జాబితాలో అభ్యర్థిగా ప్రకటించారు. ధర్మవరం సుబ్బారెడ్డి అయోమయంలో పడ్డారు. కోడుమూరు టికెట్‌ను కొత్తగా బొగ్గుల దస్తగిరికి కేటాయించారు. తొలి జాబితాలో ఉమ్మడి జిల్లాలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మిగిలిన స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లాలో ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందికొట్కూరు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

ప్రశాంతంగా గ్రూప్ 2 : జిల్లాలో ఎపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో 44 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు 14,670 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 12,478 మంది హాజరయ్యారు. 2,192 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి పరిశీలించారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని నేషనల్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రానికి అభ్యర్థి ధరణి రెడ్డి 2 నిమిషాలు ఆలస్యంగా చేరుకోవడంతో అనుమతించలేదు. అలాగే మనోహర్ రెడ్డి ఒరిజినల్ ఆధార్ కార్డు తెచ్చుకోలేదని రిటన్ పంపారు. దీంతో అతను వెళ్లి తెచ్చుకునే సరికి రెండు నిముషాలు ఆలస్యం అవ్వడంతో లోపలికి అనుమతించలేదు. ఈ రెండు ఘటనలు మినహా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.

అవీ..ఇవీ..అన్నీ..

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలల్లో, ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ రైతు భరోసా - పిఎం కిసాన్ కింద జిల్లాలో అర్హులైన 2,34,151 మంది రైతులకు రూ.47.06 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.



ముఖ్యమంత్రి పర్యటన రద్దు

ప్రజాశక్తి - బనగానపల్లె : ఈనెల 4వ తేదీన బనగానపల్లెలో జరగవలసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన రద్దయినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4వ తేదీన పట్టణంలో రూ.22 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ వైద్యశాలను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించేందుకు వస్తున్న పర్యటన వాయిదా పడినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.



భృంగి వాహనంపై స్వామి, అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో రెండవ రోజున భృంగి వాహనంపై స్వామి అమ్మవారు పురవీధులలో ఊరేగించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మ వాళ్లకు ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. సాయంకాలం అలంకారం మండలం సామ్యం వల్ల ఉత్సవమూర్తులను భృంగి వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. వివిధ రకాల నృత్య ప్రదర్శనలో కళారూపాల మధ్య విద్యుత్ దీపాలతో వేదమంత్రాల మధ్య ఆలయ రాజగోపురం గుండా ప్రధాన వీధిలోకి ప్రవేశింపజేసి గంగాధర మండపం మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి నంది గుడి వరకు నందిగుడి వద్ద నుండి బయలు వీరభద్రస్వామి ల మీదుగా ఆలయంలోకి ప్రధాన వీధుల్లో వీధులలో వైభవంగా జరిగింది. ఈ గ్రామోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామీ అమ్మవార్లను దర్శించుకున్నారు.

సిఐని కలిసిన సవరం నాగముని

ప్రజాశక్తి - రుద్రవరం



ఇటీవల సిరివెళ్ల సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబును రుద్రవరం మండలం హరినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సవరం నాగ ముని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన సిరివెళ్ల సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబును కలిసి శాలువ పూలమాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా నాగముని మాట్లాడుతూ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు గతంలో పనిచేసినచోట మంచి డైనమిక్ ఆఫీసర్ గా పేరు పొందారని అదేవిధంగా సిరివెళ్ల సర్కిల్ పరిధిలో కూడా శాంతిభద్రతల విషయంలో రాజీ పడకుండా పని చేయాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.

రైతుల దగ్గరే జొన్న కొనుగోలు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జొన్న పంట రైతుల దగ్గర నుండి జొన్న కొనుగోలు చేయాలని, ఇందులో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితరులు జిల్లా కలెక్టర్ శ్రీనివాసులును కోరారు. శనివారం జొన్న రైతుల సమస్యపైన గడివేముల మండల రైతులతో కలిసి పాణ్యం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి జిల్లా కలెక్టర్ కే శ్రీనివాసులును కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం గౌరు చరిత మాట్లాడుతూ గడివేముల మండల పరిధిలోని జొన్న పంట రైతుల దగ్గర కొనుగోలు చేయకుండా, ఒక వైసీపీ నాయకుల రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. అందరికీ న్యాయం చేయాలని, మండల వ్యవసాయ అధికారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు మాట్లాడుతూ రబీ సీజన్లో నీళ్ల లేక రైతులు అల్లాడుతుంటే కేవలం అరుతడి పంటలైన జొన్నలు వేసుకొని అమ్ముకు నేందుకు ప్రయత్నించగా వైకాపా నాయకులు అడ్డుపడడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు బుజునురు పంట రామచంద్రారెడ్డి, దుర్వేసి కష్ణ యాదవ్, సీతా రామి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బొల్లారం సుభద్రమ్మ, పేసరవాయి లక్ష్మీ దేవి, కరీమద్దెల ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



జిల్లా కలెక్టర్‌ను కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఫరూక్, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్



కైలాసద్వారం వద్ద కాలినడక భక్తులతో మాట్లాడుతున్న ఇఒ పెద్దిరాజు

కైలాస ద్వారం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఇఒ పెద్దిరాజు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలానికి కాలినడక వచ్చే భక్తులకు దేవస్థానం చేస్తున్న ఏర్పాట్లపై శనివారం నాడు కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ భీముని కొలను, కైలాస ద్వారం వద్ద భక్తులకు నిరంతరం తాగునీరు అందించాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. వాటి వద్ద పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఆదేశించారు. భక్తులు షెద తీరేందుకు షామియానాలు ఏర్పాటు చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తాత్కాలిక విద్యుద్ దీపాల ఏర్పాటు , అన్న ప్రసా దాలను ఏర్పాటు చేశామని అన్నారు. తాగు నీటి కోసం ప్రత్యేక ంగా నీటి టాంక్ లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.



అహోబిలంలో సచివాలయంను ప్రారంభిస్తున్న గంగుల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు గంగుల బిజేం ద్రారెడ్డి అన్నారు.శనివారం ఆళ్లగడ్డ మండలంలోని ఎస్.లింగందిన్నె, కోట కందుకూరు, ఆర్ కృష్ణాపురం, బాచేపల్లి, దొర కొట్టాల, అహోబిలం, మిట్టపల్లి, మర్రిపల్లి, యాదవాడ తదితర గ్రామాలలో దాదాపు మూడు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను, సచివాలయం రైతు భరోసా కేంద్ర కేంద్రము, హెల్త్ సెంటర్ తదితర అభివృద్ధి పనులను ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు తాము ఇచ్చిన హామీ మేరకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి వాటిని ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న తనను రానున్న ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మీదేవి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అహోబిలం సర్పంచ్ నాసారి వీరమ్మ, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, ఉప ఎంపీపీ నాసారి నరసింహ ప్రసాద్, యాదవాడ నరసింహారెడ్డి, మర్రిపల్లె తులసీశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, రంగారెడ్డి, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల అభీష్టం మేరకు డోన్ బరిలో ఉంటా

- కోట్ల, కెఇ కుటుంబానికి ఊడిగం చేశా
- భారీ ప్రదర్శనలో మీసం మెలేసిన ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

డోన్‌నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకు టిడిపి అభ్యర్థిగానే బరిలో ఉంటానని, డిడిపి అధినేత చంద్రబాబునాయుడు నామశ్రమను, పార్టీకోసం చేసిన కష్టాన్ని గుర్తించి పునరాలోచించాలని డోన్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఇటీవల టిడిపి ప్రకటించిన తొలిజాబితాలో డోన్ టిడిపి అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించారు. శుక్రవారం కోట్ల, మాజీ ఉప ముఖ్యమంత్రి కెఇ.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రదర్శన బహిరంగసభ నిర్వహించారు. తీవ్ర మనస్థాపానికి గురయిన ధర్మవరం సుబ్బారెడ్డి శనివారం తన అనుచరు లతో ఆయన నివాసం నుంచి టిడిపి కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వమించారు. ప్రదర్శనలో భాగంగా పాతబస్టాండు వద్ద అభిమానులు, కార్యకర్తల మధ్య సుబ్బారెడ్డి మీసం మెళేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలను తయారు చేసుకుని కష్టనష్టాలను చూసిన చంద్రబాబు డోన్ ఇన్‌ఛార్జిగా నన్ను ప్రకటిం చారని, ఇన్నాళ్లు పార్టీకోసం పని చేసిన నాకు ఒక్క మాట కూడా చెప్పకుండా కోట్ల పేరును అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. కోడి, లేదా ఒక జంతువును బలిచ్చేటప్పుడు గొంతుల్లో నీళపోస్తారని చంద్రబాబునాయుడు ఎలాంటి సమాచారం లేకుండా గొంతుకోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల, కెఇ కుటుంబాలకు 40 యేళ్ల ఊడిగం చేసినా కనికరం లేకుండా నామీత పంతంతో డోన్ టికెట్ తీసుకున్నారని అన్నారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ డోన్ కోట్ల, కెఇ అడ్డా అనడం ఎంతవరకు సమంజసమన్నారు. 10 యేళ్లుగా ఆలూరులో సుజాతమ్మ పని చేసిందని అక్కడి కార్యకర్తలకు మనోభావాలు ఎలా ఉంటాయో ఆమెకు తెలువదాఅని ప్రశ్నించారు. బి.ఫారం ఇచ్చే వరకు చంద్రబాబునాయుడు ఆలోచించాలని అప్పటికీ మార్పు రాకుంటే కార్యకర్తల అభిష్టం చేరకు ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ , పట్టణం టిడిపి కార్యదర్శి సిఎం శ్రీనివాసులు, మాజీ ఎంపిపి రాఘవేంద్ర, ప్రసాదరెడ్డి, ఎర్రగుంట్ల చక్రపాణిగౌడ్, యాపదిన్నే సర్పంచి రామిరెడ్డి, మల్లెంపల్లి జయన్న తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి


మాట్లాడుతున్న సిడిపిఒ చంద్రకళ

ఆడపిల్లలను రక్షిద్దాం : సిడిపిఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆడపిల్లలను రక్షిద్దాం వారి అభ్యున్నతికి చదువు చెప్పించి స్వయం శక్తిగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిపిఒ చంద్రకళ అన్నారు. శనివారం నంద్యాల పట్టణం ఎన్జిఒ కాలనీలోని పాత రూరల్ సిడిపిఒ కార్యాలయంలో బేటీ బచావో ...బేటీ పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఒ చంద్రకళ మాట్లాడుతూ ఆడపిల్లలను ఆదరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆడ పిల్లల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం... అనే నినాదాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారు అన్నారు. బాలికల పైన అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయని వాటినుండి రక్షణ పొందెందుకు, తనకు తాను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. బాల్య వివాహాలు జరుగకుండా చూసి, బాలికల భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. బాలికల పట్ల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ పద్మావతి, సూపర్ వైజర్లు విజయ, న్యూట్రిషన్ ఫుడ్ మానిటరింగ్ సెల్ సిబ్బంది సునీత తదితరులు పాల్గొన్నారు.

295 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 295 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జున రెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో 2 లక్షల 30 వేల 914 మంది ఓటర్లు ఉన్నారని, మరో 598 మంది సర్వీస్ ఓటర్లున్నారన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. 14 వేల కొత్త ఓటర్ కార్డు లను పోస్టల్ ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్త ఓటర్ కార్డులకు బార్ కోడ్ ఉంటుందని దీంతో దొంగ ఓట్లను అరికట్ట వచ్చుని వివరించారు. రానున్న ఎన్నికల్లో కొత్తగా హెూమ్ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, వృధ్దులు, వికలాంగులు తమ ఇళ్ల వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిటి విజయ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

విచ్చలవిడిగా సిసి రోడ్ల ధ్వంసం

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని వివిధ కాలనీలలో కొళాయి కనెక్షన్ల కోసం సిసి రోడ్లను వదిలి విచ్చలవిడిగా పగలగొడుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టణంలోని వివిధ కాలనీలలో కొళాయి కనెక్షన్ల కోసం సిసి రోడ్లను పగలగొడుతుండడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిసి రోడ్లను ఇష్టమొచ్చినట్లు మిషన్లతో పగలకొడుతూ కొళాయి కనెక్షన్లను వేసుకుంటున్నారు. కొన్నిచోట్ల పబ్లిక్ కొళాయిలను ఏర్పాటు చేసేందుకు సీసీ రోడ్లను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిసి రోడ్లు వేసిన ప్రాంతంలో కులాయి కనెక్షన్లను ఏర్పాటు చేసేందుకు వీలు లేదు అయితే బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిబంధనలకు నీళ్లు వదిలి ఇష్టానుసారంగా సిసి రోడ్లను పగలగొట్టి కొళాయి కనెక్షన్ ఇస్తున్నారు. మిషన్లతో సిసి రోడ్లను ధ్వంసం చేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. సిసి రోడ్లను ఇష్టం వచ్చినట్టు పగలగొడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు మామూళ్ల మత్తులో పడి సిసి రోడ్లను ధ్వంసం చేస్తున్న పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సిసి రోడ్లను ధ్వంసం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


కొళాయి కనెక్షన్ కోసం సిమెంట్ రోడ్డును పగలగొడుతున్న దృశ్యం


కుళాయిల కోసం సిమెంట్ రోడ్డును పగలగొట్టిన దృశ్యం

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

- నిరుద్యోగ యువతకు మంచి అవకాశం : ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 24 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. అనేక మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 మల్టీ నేషనల్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఉన్నత విద్యాశాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఇటువంటి సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు జీవిత కాల అవకాశంగా భావిస్తూ ప్రతిభను కనబరిచి మంచి ఉద్యోగాలను సాధించాలని కోరారు. భవిష్యత్తులో నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురువయ్య, మహబూబాబాష, జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్ఓఓ ఏపీఎస్ఎస్ఓసి మెంటర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




జాబ్ మేళా లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిత్రంలో జాబ్ మేళకు హాజరైన నిరుద్యోగ యువత

రామకృష్ణ కళాశాలలో న్యాయ సేవ

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల కళాశాలను నందు శనివారం న్యాయ సేవ అధికార సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి, కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి హాజ రయ్యారు. ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.అది నారాయణ పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి మాట్లాడారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథి వి.అది నారాయణ మాట్లాడుతూ సివిల్, క్రిమినల్ వ్యాజ్యాల గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి

మద్దిలేటి స్వామి ఆదాయం రూ.5.16 లక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల ఈ శనివారం ఆదాయం 5,16,820 లక్షల రూపాయలు స్వామివారి దర్శనం టికెట్లు ప్రసాదం రూమ్ బాడుగలు కేశఖండనం చిరు వ్యాపారస్తుల రుసుములు మొదలగు వాటి వల్ల ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో ఎం రామాంజనేయులు, చైర్మన్ సీతారామ చంద్రుడు తెలిపారు. నంద్యాల జిల్లా డోల్ పట్టడానికి చెందిన కే వెంకటసుబ్బయ్య గారి భార్య జయప్రద స్వామివారికి 350 గ్రాముల వెండిని సమర్పించినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

జాతీయ రహదారి బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కల్వకుర్తి-నంద్యాల 167 కె జాతీయ రహదారిలో ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి అదే ప్రాంతంలో ఇళ్ల స్థలాలిచ్చి ఆదుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,షేక్ ఇస్మాయిల్, ఏ సురేంద్ర,జి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని చక్రం లే-అవుట్ జగనన్న కాలనీలో చాలా మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలిచ్చారన్నారు. అయితే కల్వకుర్తి-నంద్యాల నేషనల్ హైవేలో ఇంటి స్థలాలు పోయిన లబ్ధిదారులకు మళ్లీ స్థలాలు ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఇంతవరకు స్థలాలు చూపించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబాట్టారు. తక్షణమే వారికి స్థలాలు చూపించాలన్నారు. కొంతమంది లబ్ధిదారులు ఆ స్థలాల్లో బేస్ మట్టం, స్లాబ్ లెవెల్ లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. ఈ హైవేలో ఇళ్లు కోల్పోయిన లబ్ధిదారులకు అదే ప్రదేశంలో ఇంటి స్థలాలు చూపించి, రిజిస్ట్రేషన్ చేసి, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధితులను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

భగీరథ మహర్షి ఆదర్శం

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

భగీరథ మహర్షి అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కంకర గ్రురెడ్డి జూనియర్ కళాశాల ఎదురుగా భగీరథ ఉప్పర సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ భగీరథ మహర్షి తపస్సు చేసి గంగను భూమి మీదికి తెప్పించి ప్రజల దాహార్తిని తీర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుర్ర వెంకటేశ్వర్లు, జిల్లా ఉప్పర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి సురేష్ కుమార్, బనగానపల్లె ఉప్పర సేవా సంఘం గౌరవాధ్యక్షుడు పోలూరు వెంకటసుబ్బయ్య నాయకులు చిందుకూరి సుబ్రహ్మణ్యం, చిందుకూరి గోపాల్, జోలాపురం తిరుపాల్, సుబ్బారావు, అవుకు శంకర్, డ్రైవర్ వెంకటరాముడు, అంగడికృష్ణ, శ్రీరాములు టీచర్ దస్తగిరి చిన్న రాజుపాలెం గోవిందు నీరు కట్టు మద్దిలేటి, గుండ్ల సింగవరం మద్దిలేటి స్వామి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఉప్పరి సేవా సంఘం నాయకులు ,సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


భగీరథ మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

నిండు జీవితానికి రెండు చుక్కలు

5వ పేజీ తరువాయి.. చాగలమర్రి : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి ఇమ్రాన్, సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్లు రామలింగారెడ్డి,మనోహర్,తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** మండల కేంద్రంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పగిడ్యాల గ్రామంలో వాడవాడలా తిరిగి అవగాహన కల్పించారు. బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కవి రాజు, ఎంఈఓ సుభాన్, సిహెచ్ఓ రామగురప్ప, ప్రథమ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పగిడ్యాల: ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపిడిఒ విద్యార్థులు


ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది కమిషనర్ హరి పసాద్ తదితరులు



నందికొట్కూరు టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు


బనగానపల్లె : పల్స్ పోలియోపై ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



బండి ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది కమిషనర్ హరి పసాద్ తదితరులు

విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్

ప్రజాశక్తి - ఆత్మకూర్

జగన్మోహన్ రెడ్డి వైసిపి మీటింగ్‌కు అనుగుణంగా విద్యాశాఖ అధికారులు ఆదివారం సెలవు దినమైన ప్రైవేట్ పాఠశాలలకు స్కూలు నడుపుకొని సోమవారం సెలవు ఇవ్వాలని వారి వాహనాలను సిఎం మీటింగ్‌కి పంపించాలని ఆదేశాలివ్వడం విద్యాశాఖకు సంబంధం ఏమిటని వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆత్మకూర్ డాక్టర్ ధనంజయ మీటింగ్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఇంటర్మీ డియట్ పరీక్షలు జరుగుతున్నా... మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోతే ఇబ్బందులకు గురవుతారని అన్నారు. అదేవిధంగా సీఎం సభలు ఉంటే ప్రైవేట్ యాజమాన్యాన్ని ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. అదేవిధంగా వారి వాహనాలను వినియోగించుకోవడం కోసం విద్యార్థులను ఇబ్బంది గురిచేస్తూ ఒకరోజు చదువుకు దూరం చేయడం అనేది సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసినటువంటి విద్యాశాఖ అధికారులు జగన్మోహన్ రెడ్డికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకంగా ఉన్నటువంటి డిఇఒను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఏ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల నడపరాదని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కితే ఆందోళనకు సిద్ధమని ఆయన అన్నారు.

ఎస్‌సి కాలనీలో

నీటి కష్టాలు..

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని చిన్నబోధనం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి కోసం అవస్థలు పడుతున్నారు. కోళాయిల ద్వారా నీరు రాకపోవడంతో నిరీక్షణ చేయాల్సి వస్తోంది. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో నీటిని సరఫరా చేసే బోరు ద్వారా నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో నీటి కోసం కాలనీ వాసులు పొలాలకు వెళ్ళాల్సి వస్తోందని వాపోతున్నారు. నీటి సమస్య గురించి అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


నీటి కోసం ఎదురు చూస్తున్న మహిళలు

పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్ : ధార సుధీర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఏ ప్రభుత్వం చేయని విధంగా నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి రిజిస్ట్రేషన్ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని నందికొట్కూరు వైసిపి సమన్వయకర్త డాక్టర్ ధార సుధీర్ అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్కు నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ టి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకటి నుండి 8 వార్డు సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేశామని అన్నారు. 1 నుండి 8 వార్డు సచివాలయాల పరిధిలో 682 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సోమేశ్వరి దేవి, కౌన్సిలర్‌లు కాటెపోగు చిన్నరాజు, అబ్దుల్ హమీద్, అబ్దుల్ రవూఫ్, షేక్ నాయబ్, చాంద్ బాష, చెరుకు సురేష్, అల్లురి క్రిష్ణ, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, ఎస్సి సెల్ బొల్లెద్దుల రామక్రిష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, సన అబ్దుల్లా, శాలి బాష, సచివాలయ వి.ఆర్.ఓలు, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ధార సుధీర్

విజేతలకు కరాటే బెల్ట్‌లు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైనటువంటి క్రీడాకారులకు వివిధ కరాటే బెల్ట్‌లను ప్రదానం చేశారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ బెల్ట్ ల ప్రదాన కార్యక్రమానికి జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షుడు, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బెల్టులను, యోగ్యతా పత్రాలను అందజేశారు. ఆరు బ్లాక్, ఒక ఆరెంజ్, 15 బ్లూ, 22 గ్రీన్,80 ఎల్లో బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పిల్లలను చదువుతోపాటు క్రీడలలో, కళలలో ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నంద్యాల కార్యదర్శి సోమేశుల నాగరాజు, కరాటే మాస్టర్లు బాలకృష్ణ,లాల్ తరుణ్,ఉదయ సాయి కృష్ణ, తరుణ్,నాగేంద్ర, భరత్,నరేంద్ర, 150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కరాటే గ్రేడింగ్ పోటీలలో ఉత్తీర్ణులైన క్రీడాకారునికి బెల్ట్, యోగ్యత పత్రం అందజేస్తున్న డాక్టర్ రవికృష్ణ తదితరులు



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు

ఒపిఎస్ అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఉద్యో గ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి అని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వేంకటేశ్వర్లు అన్నారు. శనివారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్ అధ్యక్షతన నంద్యాల పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వేంకటేశ్వర్లు సహా ధ్యక్షుడు కే.సురేష్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒపిఎస్‌ను మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసే వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. యుటిఎఫ్ సహా ధ్యక్షుడు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కింది స్థాయి వరకు ఉపాధ్యాయుల లోకి తీసుకు వెళుతున్నామన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జే సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో సుబ్బా రెడ్డి,కె.రామ్ మోహన్,కె.రామ కష్ణుడు,జాకీర్, సబ్బ రాయుడు,అరవింద్, ఖాసిం, నాగ స్వామి,వై.రమణ,శంకర్,వెంకటేశ్వర్లు,మహమ్మద్ హుస్సేన్, శ్రీరాములు,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో మేలైన ఆదాయం

జిల్లా ఉద్యాన శాఖ అధికారి

ప్రజాశక్తి - బేతంచెర్ల

పామ్ ఆయిల్ తోటలను సాగు చేసుకుంటే రైతులకు లాభదాయకరమైన ఆదాయం ఉంటుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జిల్లా ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త రామకృష్ణారావు అన్నారు. బేతంచెర్ల లోని రైతులు బుగ్గన పాతశాల రెడ్డి 8 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటుతున్న సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత పరిస్థితులలో వర్ష ప్రభావం తప్పుగా ఉన్నందున లాభదాయకరమైన పంటలను వేసుకొని సాగు చేసుకుంటే అధిక లాభం పొందవచ్చు అని అందుకు రైతులు అవగాహన కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న అన్నారు. పట్టణములోని కెవి సుబ్బారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం కెవి సుబ్బారెడ్డి స్కూల్ హెచ్ ఎం, అపుస్మ ఆళ్లగడ్డ యూనిట్ కార్యదర్శి ఓబన్న ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సరస్వతి పూజ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుం దన్నారు. కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేతలు ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి, భూమా శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణారెడ్డి, విజయ్ కుమార్ ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించి అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన కనువిప్పు నాటకం ఆకట్టుకుంది.



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు ఓబన్న

ఘనంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలను అమలపాడు మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయం నందు వైసిపి మండలాధ్యక్షుడు జి. రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒకరికొకరు కేకులు తినిపించుకొని సిద్ధార్థ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రామలింగేశ్వర రెడ్డి మాట్లా డుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రానున్న కాలంలో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో చేసుకోవాలని రాజకీయ జీవితంలో రాజకీయంగా రాష్ట్రస్థాయిలో అధికారులను చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కార్యదర్శి మధుసూదన్ రావు, మండల నాయకులు విజయసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చౌడయ్య, బంగారం బాష, బాలేశ్వర్ రెడ్డి, సమ్మదు, అంబయ్య, ప్రభాకర్, సుంకన్న, భూషణం, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, బాలునాయక్, హుస్సేన్ జబ్బార్ పాల్గొన్నారు.


కేక్‌ను కట్ చేస్తున్న రామలింగేశ్వర రెడ్డి, నాయకులు

జెసిఎస్ మండల ఇంచార్జ్ టిఎన్ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అదేవిధంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు, వెంకటేష్,యువజన విభాగ పాములపాడు అధ్యక్షులు చరణ్ కుమార్, మద్దూరు సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి డైరెక్టర్లు, బాల సుబ్బారెడ్డి. గోపాల్ శివ కృష్ణారెడ్డి. బాలయోగి రెడ్డి, లింగస్వామి, కమలాకర్ పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

నందికొట్కూరు : రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా కేంద్రంలో ఆయన స్వగృహంలో అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒకరికి ఒకరు కేకులు తినిపించుకొని సిద్ధార్థ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు